మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :205 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 23-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.





నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని రేవంత్ సర్కార్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేకంగా యాప్ తీసుకురాగా.. సీఎం రేవంత్ యాప్ లాంఛ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు ప్రారంభించారు. సొంత జాగా ఉండి ఇళ్లు కట్టుకోవాలనుకునే వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక అప్డేట్ ఇచ్చారు.సంక్రాంతి నుంచి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఖమ్మం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నేడు ఆయన ప్రారంభించారు. నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరదలకు ఉప్పొంగిన మున్నేరు నదికి ఇరువైపులా రిటైనింగ్ వాల్స్ నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంపైనా స్పందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. సంక్రాంతి నుంచే ఈ పథకం ప్రారంభించనున్నట్లు తుమ్మల వెల్లడించారు.మొదటి విడతగా 3500 ఇళ్ల మంజూరు చేస్తున్నట్లు ఇప్పటికే గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. ఇందుకు కేబినెట్ ఆమోదముద్ర కూడా వేసింది. రాజకీయ పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా గ్రామ సభలు నిర్వహించి అసలైన అర్హులను, పేద వారిని గుర్తించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో ఇండ్లు నిర్మిస్తారు. ప్రస్తుతం 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. అర్హులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మరో రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు అందిస్తామని గతంలో మంత్రి పొంగులేటి తెలిపారు.పునాది నిర్మాణం పూర్తి కాగానే రూ. లక్ష, లెంటల్ లెవల్‌కు చేరగానే మరో రూ.1.25 లక్షలు, స్లాబు వేశాక మరో రూ. 1.75 లక్షలు, గృహప్రవేశం సమయంలో మిగిలిన లక్ష ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనుంది. మహిళ పేరు మీద ఇంటిని మంజూరు చేస్తారు. పథకం కింద నిర్మించే ఇళ్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగది, టాయిలెట్ సౌకర్యం కలిగి ఉండాలనే నిబంధన పెట్టారు.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి




నమస్తే హైదరాబాద్ :అల్లు అర్జున్ ఇంటిపై ఓయూ జేఏసీ నేతల దాడి ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన ఆయన శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 'సినీ ప్రముఖుల ఇళ్ల పై దాడి ఘటనను ఖండిస్తున్నాను. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందిగా రాష్ట్ర డీజీపీ, నగర పోలీసు కమిషనర్ ను ఆదేశిస్తున్నాను. ఈ విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. సంధ్య థియేటర్ ఘటనలో సంబంధం లేని పోలీసు సిబ్బంది స్పందించకుండా ఉన్నతాధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి' అని ట్వీట్ చేశారు రేవంత్ రెడ్డి.అంతకు ముందు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అల్లు అర్జున్ ఇంటి దాడి పై స్పందించారు. 'హైదరాబాద్‌లోని నటుడు అల్లు అర్జున్ నివాసంపై రాళ్ల దాడి ఘటన, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శాంతిభద్రతలను దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. పౌరులకు రక్షణ కల్పించడంలో, పరిపాలన అసమర్థతను ఇలాంటి సంఘటనలు ప్రతిబింబిస్తాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళాకారులను, సినీ పరిశ్రమను టార్గెట్ చేయడం ప్రమాదకరమైన ఆనవాయితీగా మారింది' అంటూ ట్వీట్ చేశారు కిషన్ రెడ్డి.మరోవైపు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో అల్లు అర్జున్ పై ఏసిపి విష్ణు మూర్తి ప్రెస్ మీట్ పెట్టడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల సస్పెండ్ అయిన ఆయన గతంలో నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసిపిగా పని చేశారు. కాగా ఉన్నతాధికారుల నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా విష్ణు మూర్తి ప్రెస్ మీట్ పెట్టారు. దీనిపై పోలీస్ శాఖ సిరియస్ అయ్యింది. దీనిపై డీసీపీ సెంట్రల్ జోన్ డీసీసీ మాట్లాడుతూ.. 'విష్ణు మూర్తి పై డిజిపి ఆఫీస్ కు రిపోర్ట్ పంపిస్తున్నాం. ఇలాంటి చర్యలను పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుంది. శాఖ పరమైన చర్యలు ఎదురుకోవాల్సిందే' అని చెప్పుకొచ్చారు.

## రాహుల్ గాంధీకి మరోసారి కేసుల కష్టాలు..



నమస్తే హైదరాబాద్ :కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి మళ్లీ కోర్టు కష్టాలు వచ్చాయి. కులగణనపై లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఉత్తర ప్రదేశ్‌లోని బరేలీ కోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు రాహుల్ గాంధీ జనవరి 7వ తేదీన హాజరు కావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. రాహుల్ వ్యాఖ్యలు దేశాన్ని విడదీసేలా ఉన్నాయంటూ.. పంకజ్ పాఠక్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఎన్నికల ప్రచారంలో రాహుల్ వ్యాఖ్యలను ప్రస్తావించారు పిటిషనర్. దీంతో విచారణ జరిపిన కోర్టు ఈ మేరకు నోటీసులు జారీ చేసింది.రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభలో తాము అధికారంలోకి వస్తే జనాభా ప్రాతిపదికన.. దేశ సంపదను పంచుతామని రాహుల్‌గాంధీ అన్నారు. ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు జనాభా ప్రాతిపదికన ఇస్తామని సంచలన వ్యాఖ్యలు చేశారు. తొలుత ప్రజాప్రతినిధుల కోర్టులో పంకజ్ పాఠక్ పిటిషన్ దాఖలు చేయగా, విచారణకు తోసిపుచ్చింది. తాజాగా జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. దీంతో అతడి పిటిషన్ ను విచారణకు కోర్టు స్వీకరించింది. ఈ క్రమంలో జనవరి 7న కేసు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ రాహుల్ కు నోటీసులు జారీ చేసింది. రాహుల్ వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని పిటిషన్‌లో పంకజ్ పాఠక్ పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కులగణన ఎట్టి పరిస్థితుల్లో చేపడుతామని అంటున్నారు రాహుల్‌గాంధీ.. అప్పుడే ఓబీసీలు , దళితులకు న్యాయం జరుగుతుందని అంటున్నారు. అయితే ఎన్నికల ప్రచారంలో ఆయన చేసిన వ్యాఖ్యలపై ఉత్తర ప్రదేశ్ కోర్టు నోటీసులు జారీ చేయడం సంచలనం రేపింది..!

## ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం..



నమస్తే హైదరాబాద్ :భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్‌లో పర్యటిస్తున్నారు. కువైట్ ఎమిర్ ప్రధాన ప్యాలెస్ అయిన 'బయాన్ ప్యాలెస్'లో ఆదివారం(డిసెంబర్ 22) ప్రధాని మోదీకి గార్డు ఆఫ్ హానర్ అందజేశారు. కువైట్ అమీర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాహ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ కువైట్ చేరుకున్నారు. గత 43 ఏళ్లలో కువైట్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అదే సమయంలో, ఈ పర్యటన ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుని, కువైట్ ప్రభుత్వం ఇప్పుడు తన అతిపెద్ద గౌరవం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో ప్రధాని మోదీని సత్కరించింది.కువైట్ తన అత్యున్నత గౌరవం ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్‌ను భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రదానం చేసింది. ప్రధాని మోదీకి ఇది విదేశాలు ఇచ్చిన 20వ అంతర్జాతీయ గౌరవం. ముబారక్ అల్ కబీర్ యొక్క గౌరవం కువైట్ నైట్‌హుడ్‌గా పరిగణిస్తారు. ఈ గౌరవాన్ని దేశాధినేతలు, విదేశీ సార్వభౌమాధికారులు, విదేశీ రాజకుటుంబ సభ్యులకు స్నేహానికి చిహ్నంగా ప్రదానం చేస్తారు. ప్రధాని మోదీ కంటే ముందు బిల్ క్లింటన్, ప్రిన్స్ చార్లెస్, జార్జ్ బుష్ వంటి విదేశీ నేతలకు ఈ గౌరవం దక్కింది.అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ క్రౌన్ ప్రిన్స్ సబా అల్-ఖలీద్ అల్-సబాతో సమావేశమయ్యారు. కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్-సబాతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. "కువైట్ ఎమిర్ షేక్ మెషాల్ అల్-అహ్మద్ అల్-జాబర్ అల్ సబాతో అద్భుతమైన సమావేశం జరిగింది. రెండు దేశాల మధ్య ఫార్మాస్యూటికల్స్, ఐటి, ఫిన్‌టెక్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, భద్రత వంటి కీలక రంగాలలో సహకారం గురించి చర్చించారు.

2లో

## సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి :



నమస్తే హైదరాబాద్ :సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు.మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# ప్రధాని మోదీకి మరో అరుదైన గౌరవం..

సన్నిహితులకు అనుగుణంగా. సంబంధాలు, భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి పెంచామని, రాబోయే కాలంలో రెండు దేశాల మధ్య స్నేహం మరింత పెరుగుతుందని ఆశాభావంతో ఉన్నామని రెండు దేశాల అధినేతలు స్పష్టం చేశారు. దీని తరువాత, భారతదేశం %-% కువైట్ మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు కూడా జరిగాయి.

# విహారిక కాలనీ సర్వసభ్య సమావేశం

- ముఖ్య అతిధిగా పాల్గొన్న కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి
- కాలనీలో సొంత నిధులతో సి సి కెమెరా లు, సైన్ బోర్డులు ఏర్పాటు



మేడిపల్లి( నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లోని విహారిక కాలనీ సి సెక్టార్ కాలనీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని కాలనీలో జరిగిన అభివృద్ధి పనులగూర్చి చర్చించారు. అందులో భాగంగా మిగిలిన రోడ్ పనులను త్వరలో పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు, అనంతరం కాలనీ లో సి సి కెమెరా లు, సైన్ బోర్డ్స్ ను ఏర్పాటు చేపిస్తానాని కాలనీ అసోసియేషన్ కు హామీ ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధికి సహకరించిన గౌరవ కార్పొరేటర్ హరిశంకర్రెడ్డి గారికి కాలనీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,కార్యదర్శి విజయ్ కుమార్,కార్యవర్గ సభ్యులు, అడ్వైజర్లు,కాలనీ పెద్దలు పాల్గొన్నారు..

# కార్పొరేటర్ హమీద్ పటేల్ ను సత్కరించిన అసోసియేషన్ సభ్యులు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ డిఎస్ఆర్ ఫార్చునర్ అపార్ట్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో వారి ఆహ్వానం మేరకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలను కార్పొరేటర్ హమీద్ పటేల్ దృష్టికి తీసుకొచ్చారు. గతంలో చాలా సంవత్సరాల నుండి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను హమీద్ పటేల్ దృష్టికి తీసుకు రాగానే అప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకుని పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ కి అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన పలు సమస్యలు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సత్వరమే పరిష్కరిస్తామని అసోసియేషన్ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కావూరి రాజేశ్వర్ రావు, ఏరియా కమిటీ సభ్యుడు కుమ్మరి సిల్వర్ శ్రీనివాస్, యూత్ నాయకుడు అబ్దుల్ వసీమ్, డిఎస్ఆర్ ఫార్చునర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల గంగాధర్ రెడ్డి, రవి రాజు, రవీందర్ నాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



నాగారం, నమస్తే హైదరాబాద్: (డిసెంబర్ 22)విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన ఆదివారం ఉదయం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన మాదగాని సోమయ్య ఉదయం దాదాపు 8 గంటల సమయంలో తన సెల్ ఫోన్ చార్జింగ్ పెట్టుకుని ఇంటి బయట కూర్చోగా చార్జర్ పేలి షార్ట్ సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని ఆస్తి పత్రాలు, గుర్తింపు కార్డులు, బట్టలు, ఫ్యాన్,గిన్నెలు,టేబుల్ దగ్ధమైనట్లు తెలిపారు. సుమారు 50 వేలు ఆస్తి నష్టం జరిగిందని, అధికారులు స్పందించి ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు తన ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ ఐలయ్య తెలిపారు.

# ఘనంగా గౌతమ్ అడ్వన్స్ ఫిజియోథెరపీ క్లినిక్ వార్షికోత్సవం

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరు
- ఉచిత ఫిజియోథెరపీ వైద్యం అందించిన డాక్టర్ ఇమ్మడి రమేష్





మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట కార్పొరేషన్ల పరిధిలోని మెయిన్ రోడ్ లో ఉన్న గౌతమ్ అడ్వాన్స్ డ్ ఫిజియోథెరపీ క్లినిక్ 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ దృక్పథంతో డాక్టర్ ఇమ్మడి రమేష్ సామాన్య ప్రజలకు ఉచిత వైద్యం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై రబ్బర్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ రమేష్ సేవలు అభినందనీయమని,అన్ని అధునాతనమైన సదుపాయాలతో పేషెంట్స్ కి అన్నివేళలో అందుబాటులో ఉంటూ మెరుగైన ఫిజియోథెరపీ వైద్యం అందిస్తూ అందరి ప్రశంసలు పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాబట్టి ఈ చుట్టుప్రక్కల ఉన్నటువంటి ప్రజలు, ఈ రకమైన సమస్యలు ఉన్నవారు ఉన్నవారు అడ్వాన్స్ గౌతమ్ ఫిజియోథెరపీ క్లినిక్ కి వచ్చి డాక్టర్ రమేష్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్స్ ఎపి, తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ ఎస్. పి. చంద్రశేఖర్, డాక్టర్ సాయి భార్గవ్, డాక్టర్ మధు, డాక్టర్ రెడ్ సన్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సంతోష్, డాక్టర్ అర్చన, డాక్టర్ సుష్మ డాక్టర్ శ్రావణి,పారా ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి వీరయ్య, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కే రవీందర్ హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# భూ కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మేడిపల్లి డిసెంబర్ 20 ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మేడిపల్లి తహసిల్దార్ హసీనా, బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ రామలింగం,నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ను దేవేందర్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు కలిసి ప్రభుత్వ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో రోజురోజుకు అక్రమ కట్టడాలు మితిమీరిపోతున్నాయన్నారు. సర్వేనెంబర్ 63/1 ప్రభుత్వ భూమిని కొంతమంది స్వార్ధపరుల కారణంగా రోజు రోజుకు కుంచించుకు పోతుందని ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజావసరాలకు కోసం బస్తి దావకాన,కమిటి హాల్, పిల్లల ఆట స్థలంకు భూమి లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత కూడ ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అప్పనంగా దోచుకొని అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్న నాయకులు, ప్రభుత్వం మారడంతో వారు చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు కబ్జాలు కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో లాగే ఇప్పుడు కూడా ఉన్న ప్రభుత్వ భూమిని స్వాహా చేస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే ఉద్దేశ్యంతో మేయర్ ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తుండగా అధికారులు దానిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలన్నారు. నిరుపేదలు ఎవ్వరూ కూడా దళారుల మాటలు నమ్మి ప్రభుత్వ భూమిలో ఏలాంటి కొనుగోళ్ళు చేయవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దానగళ్ళ యాదగిరి,దేవేందర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు బోడగళ్ళ సదానంద్,జెన్నె రాజు, బెల్లపురి మధు, మరాటి మత్స్యగిరి,వాసురి యాదగిరి,కట్టం స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని....., ఎమ్మెల్యే గాంధీకి కాలనీ వాసుల వినతి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మెహర్ కాలనీ, నేతాజీ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గుల్ మెహర్ కాలనీ, నేతాజీ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని, అవసరమున్న చోట భూగర్భ పైప్ లైన్లు వేయాలని , వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే గుల్ మెహర్ కాలనీ, నేతాజీ నగర్ కాలనీలో పర్యటిస్తానని, కాలనీలలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను, భూగర్భ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, అన్ని పనులను దశల వారిగా చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుల్ మెహర్ కాలనీ ప్రెసిడెంట్ ఖాసీం, కాలనీ వాసులు శారద, మోహన్ చారి, గణేష్, సంతోష్, శ్రీనివాస్ , సంధ్య, శ్రీనివాసులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన BRS పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** భువనగిరి మండల /తాజ్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మరపు సురేష్ గారి తండ్రి బోమరపు యాదగిరి గారు గత నాలుగు రోజుల క్రితం పరమపదించారు ఈరోజు తాజ్పూర్ గ్రామంలో వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన %దీ=ూ% పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు వెంట గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్'ర్యకల శ్రీనివాస్,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, జి.శ్రీశైలం, నరేష్ గౌడ్, గ్రామ నాయకులు ఉన్నారు


# పదవీ విరమణ సన్మాన కార్యక్రమ ఆహ్వానం



**నమస్తే హైదరాబాద్ :** సుదీర్ఘకాలం( 16 సంవత్సరాలు) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించి ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దిన గౌరవ శ్రీ నయీమ్ అహ్మద్ గారి పదవీ విరమణ సన్మాన ఉత్సవ కార్యక్రమం జనవరి 12, 2025 ఆదివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో నిర్వహించుటకు నిర్ణయించనైనది .కావున గురువుగారి శిష్యులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి. సన్మాన కార్యక్రమం తేదీ 12 /1 /2025 సమయం ఉదయం 10 గంటలకు లి వేదిక లిజెడ్పిహెచ్ఎస్ గుండాల ఉన్నత పాఠశాల గుండాల.

ఆహ్వానించువారు పూర్వ విద్యార్థులు, జిల్లా పరిషత్

# రెస్టారెంట్‌కి వెళ్లి బిర్యానీ ఆర్డర్ చేశారు.



సాధారణంగా చికెన్? బిర్యానీ మంచిగా ఘుమఘుమలాడాలంటే.. గసగసాలు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వంటి సుగంధ ద్రవ్యాలు ఉండాలి. అటుపైన కొత్తి మీర, పుదీనా కూడా కావాలి. ఇవన్నీ పడితేనే చికెన్ బిర్యానీకి అసలైన టేస్ట్ వస్తుంది. కానీ ఎంతో ఫేమస్ అయిన హైదరాబాద్ చికెన్ బిర్యానీలో చికెన్‌కు బదులు.. పురుగులు, బల్లులు, జెర్రిలు వంటివి దర్శనమివ్వడం కామన్ అయిపోయింది. ఇలాంటి ఘటనలు పదే పదే వెలుగుచూస్తున్నాయి. దీంతో బయట బిర్యానీ తినాలంటేనే జనం బెంబేలెత్తిపోతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం మక్త అనంతారం గ్రామానికి చెందిన బింగి ఐలయ్య అతడి స్నేహితులతో కలిసి మేడ్చల్ %-% మల్కాజిగిరి జిల్లా ఘట్?కేసర్ పోలీస్?స్టేషన్ పరిధి ఆదర్శ్ బార్ అండ్ రెస్టారెంట్?లో బిర్యానీ తిందామని వెళ్లారు. అక్కడ ఫ్రెండ్స్ అంతా కలిసి చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశారు. వేడి వేడి బిర్యానీ సర్వ్ చేశారు అక్కడి హెటల్ స్టాఫ్. అందరూ కలిసి బిర్యానీ తింటుండగా, ప్లేట్?లో బ్లేడ్ రావడంతో ఒక్కసారిగా షాకయ్యారు. ఇదేంటని యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలియక వచ్చిందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో బాధితుడు ఘట్?కేసర్ పోలీస్?స్టేషన్?లో కంప్లైంట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో టీటీ చేయించుకున్న బాధితుడు మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేపట్టారు.

# ఘనంగా పీ వి రావు, కాక వెంకటస్వామిల వర్ధంతి వేడుకలు



**నమస్తే హైదరాబాద్ :** మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు, మరియు పేదల పెన్నిధి కాకా వెంకటస్వామిల వర్ధంతి వేడుకలు ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రాసమల్ల సుదర్శన్ మాల పి వి రావు , కాక వెంకటస్వామి ల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాసమల్ల సుదర్శన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన మహనీయులు పి వి రావు,కాక వెంకటస్వామి లో పేర్లు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ లు ఐకమత్యంతో ఉండి, రాజ్యాధికారం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహనీయుల వర్ధంతి కార్యక్రమంలో మాల మహానాడు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కుశంగల రాజు, నరసింహ, బాబు, సుధాకర్, సత్యనారాయణ, శివ,దొంత సత్యం, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రివర్గం నుండి అమీషాను తొలగించాలి.



**నమస్తే హైదరాబాద్ :** భారతరత్న దాదాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషాను కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే తీసివేయాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు న్యాయవాది రామారావు డిమాండ్ చేశారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చాక ప్రపంచ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి కులమతాలకు అతీతంగా ప్రపంచం గర్వపడేలా భారతదేశానికి రాజ్యాంగం రచించిన మహనీయుడు అంబేద్కర్ అని అలాంటి వ్యక్తిని అవహేళన చేసే విధంగా కేంద్ర మంత్రి మాట్లాడం అవివేకమన్నారు. దేవుళ్లను తలుచుకుంటే స్వర్గానికి పోతారు, అంబేద్కర్ను పదేపదే తలుచుకోవడం ఏమిటని కించపరిచే ల మాట్లాడిన అమీషాను కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించి వెంటనే కేసు నమోదు చేయాలని కోరారు. ప్రపంచ అగ్రరాజ్యం అమెరికా సైతం అంబేద్కర్ జన్మదినాన్ని నాలెడ్జ్ డే ప్రకటించిందని ఇది గర్వకారణం అన్నారు. భారతరత్న అంబేద్కర్ ఒక కులానికో మతానికి చెందిన వాడు కాదని అందరి వాడని ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ స్వతంత్రాలు, రిజర్వేషన్లు అందుతున్నాయంటే అది ఆ మహనీయుడి చలువేనని గుర్తు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే అమిత్ షాను తొలగించి కేసు నమోదు చేయించాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లో కూడా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారని, త్వరలో హైదరాబాద్ ముట్టడిని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బాలరాజ్, అశోక్, బీసీ నాయకులు, కుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో కాటపల్లి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ధర్నా

## నాంచారి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శంకుస్థాపన-అక్కడే ఆగిన అభివృద్ధి



**నమస్తే హైదరాబాద్ :** బీఎస్పీ భువనగిరి జిల్లా ఇంచార్జి ఆధ్వర్యంలో మోత్కూర్ హైవే కాటేపల్లి గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణ రోడ్డు పనులు పూర్తి చేయాలని ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం మీడియా తో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వెంట పడితే 10 సంవత్సరాలు పట్టింది ఇంతవరకు పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం అయింది ఈ ప్రభుత్వం వైఖరి కూడా అలానే ఉంది.కనుక మొండి వైఖరి విడనాడి రోడ్డు పనులు పూర్తి చేయాలని అలాగే కాంట్రాక్టర్లకు రావాల్సిన బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదు దున్నపోతు మీద వాన పడినట్టు ఉందని విమర్శించారు. వెంటనే పనులు పూర్తి చేయకపోతే తగిన కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు.నాంచారిపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని శంఖుస్థాపన చేసి సంవత్సరం అయింది కానీ తట్టెడు మట్టి తీయలేదు వెంటనే పనులు ప్రారంభించాలని అలాగే కాల్వపల్లి కొండాపురం గ్రామం మధ్యలో బ్రిడ్జిని నిర్మించాలని లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.ఇలానే ప్రభుత్వ వైఖరి ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వం గతే శంకరగిరి మాన్యాలే అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి ఆడెపు ఉపేందర్ ,కాటపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీన్,ప్రసాద్, శివ, దుర్గ ప్రసాద్, మహేష్ ,మణి తదితరులు పాల్గొన్నారు

# వామ్మో.. మానవాళికి మరో పెనుముప్పు!




కరోనా వైరస్ ప్రళయతాండవం ఇంకా కళ్లముందే మెదులుతుంది. చైనాలోని ఓ ల్యాబ్ నుంచి ఈ వైరస్ బయటకు రావడం వల్లనే ప్రపంచ వ్యాప్తగా కోట్లాది ప్రాణాలు గాల్లోకలిసి పోయినట్లు ఇప్పటికే పలు అధ్యయాలు వెల్లడించాయి కూడా. ఇలాంటి మరో ప్రాణాంతక వ్యాధి మళ్లీ మళ్లీ రాకూడదని యావత్ ప్రపంచం ఎన్నో దేవుళ్లకు మొక్కింది. ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న జనాలకు మరో షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. అదేంటంటే తాజాగా మరో ల్యాబ్ నుంచి ఏకంగా వంద ప్రాణాంతక వైరస్‌లను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. ఈ మేరకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లోని అధికారులు వెల్లడించారు. అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ల్యాబ్ నుంచి హెంద్రా వైరస్‌తో సహా దాదాపు 100 ప్రాణాంతకమైన వైరస్ నమూనాలు చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ బయోసెక్యూరిటీ ఉల్లంఘనపై అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. 2021లో వైరాలజీ లేబొరేటరీలో జరిగిన ఈ సంఘటన సేఫ్టీ ప్రోటోకాల్స్‌లో అతిపెద్ద లోపంగా అభివర్ణించింది. క్వీన్స్‌ల్యాండ్ హెల్త్ నివేదికల ప్రకారం.. హెంద్రా వైరస్, లైసావైరస్, హాంటావైరస్ కలిగిన నమూనాలను నిల్వ చేసే ఫ్రీజర్ విచ్ఛిన్నం అయినట్లు గుర్తించారు. అందులో ఉన్న దాదాపు 100 శాంపిల్స్ కనిపించకుండా పోయినట్లు వెల్లడించింది. ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (%ూదీజ%) మీడియా సమావేశంలో ఆరోగ్య మంత్రి టిమ్ నికోల్స్ ఈ విషయాన్ని తెలిపారు. ఇది ఆగస్ట్ 2023లో జరిగిందని చెప్పారు. అయితే వీటిని చోరీ చేశారా? పూర్తిగా నాశనం చేశారా? అన్న దానిపై ల్యాబ్ స్పష్టత ఇవ్వలేదు. ఈ శాంపిల్స్ కనబడకుండా పోయిన ల్యాబ్‌లో వివిధ వ్యాధికారక రోగనిర్ధారణ, పరిశోధన, నిఘాలకు సంబంధించిన వాటిపై రీసెర్చ్ జరుగుతుందని మంత్రి టిమ్ నికోల్స్ పేర్కొన్నారు.

ఇక్కడి ల్యాబ్ నుంచి వైరస్ శాంపిల్స్ చోరీకి గురైనప్పటికీ.. వాటివల్ల సమాజానికి ఎటువంటి ముప్పు లేదని చీఫ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జాన్ గెరార్డ్ తెలిపారు. కనబడకుండా పోయిన వైరస్ శాంపిల్స్ మనుగడకు అతితక్కువ ఉష్ణోగ్రతలు అవసరం. అలాంటి వాతావరణం లేకుంటే అవి చాలా వేగంగా క్షీణిస్తాయి. పైగా గత ఐదేళ్లుగా క్వీన్స్‌లాండ్‌లో హెంద్రా, లైసావైరస్ కేసులు ఒక్కటీ నమోదు కాలేదు. ఆస్ట్రేలియా ప్రజలకు హాంటావైరస్ ఇన్‌ఫెక్షన్లు సోకిన దాఖలాలు కూడా లేవని డాక్టర్ గెరాడ్ తెలియజేశారు. అయినప్పటికీ మరికొందరు నిపుణులు మాత్రం ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.

# సినిమా



## సినీ పరిశ్రమ ఏపీకి రావాలని కోరుకుంటున్నా..



సినీ ఇండస్ట్రీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. అల్లూరి జిల్లాలో పర్యటించిన ఆయన.. సినీ పరిశ్రమ ఇక్కడకు రావాలని కోరుకుంటున్నానన్నారు. సినిమా షూటింగ్‌లకు అందరూ విదేశాలకు పోతున్నారని.. అలా వెళ్లకుండా ఇక్కడే షూటింగ్‌లు చేస్తే ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అన్ని విధాలా ఆలోచించే టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు పవన్‌కళ్యాణ్.మరోవైపు.. సినీ పరిశ్రమ ఏపీకి వస్తే స్వాగతిస్తామని చెప్పారు టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్. సినీ ఇండస్ట్రీ ఏపీకి వస్తే బాగుంటుందని పవన్‌కళ్యాణ్ కూడా ప్రకటించారన్నారు. ఏపీలో ఎన్నో అందమైన షూటింగ్ స్పాట్స్ ఉన్నాయన్నారు పల్లా శ్రీనివాస్. సంధ్య థియేటర్ ఘటనపై పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ..”తొక్కిసలాటలో ఇంటెలిజెన్స్ వైఫల్యం కనిపిస్తోంది. ఇంటెలిజెన్స్ విభాగం పరిస్థితిని ముందే అంచనా వేయాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి. ఫిల్మ్ స్టార్స్ సైతం పరిస్థితిని అంచనా వేయగలగాలి అని సూచిస్తున్నారు. ఆ సమయంలో అల్లు అర్జున్ అక్కడికి వెళ్లాల్సింది కాదని అన్నారు. ప్రజల ప్రాణాలకు హానీ కల్గకుండా చూడాలి. బాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకోవాలి” అని అన్నారు. సినిమా టికెట్ల రేట్లు పెంచబోమని, బెనిఫిట్ షోలను అనుమతించబోమని ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మాదిరిగానే ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఇదే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు రామకృష్ణ.

## అన్నం లేదా చపాతీ.. ఇందులో ఏది తింటే బరువు తగ్గుతారు?



ప్రజలు తమ ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తగా ఉంటారు. వారు ఏమి తింటారు, వారి ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తారనే దానిపై వారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో బరువు తగ్గడానికి డైట్‌పై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుంటారు. బరువు తగ్గడానికి రాత్రిపూట తినడానికి ఉత్తమమైన ఆహారం అన్నం తినడం మంచిదా? లేదా రోటీ తింటే మంచిదా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఈ రెండు అహారాలపై ఎలాంటి ప్రయోజనం ఉంటుందో తెలుసుకుందాం.బ్రెడ్‌లో ఫైబర్, ప్రోటీన్, విటమిన్ బి–కాంప్లెక్స్, ఐరన్, జింక్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో మీ కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో రోటీ చాలా ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇది కాకుండా, ఫైబర్ రిచ్ చపాతి తీసుకోవడం కూడా మీ బరువును నియంత్రించవచ్చు లేదా తగ్గించవచ్చు. మీరు మీ హృదయాన్ని బలోపేతం చేయాలనుకుంటే ఖచ్చితంగా చపాతి తినండి.బియ్యంలో ప్రోటీన్లు, విటమిన్ బి–కాంప్లెక్స్, ఫైబర్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. మీ శరీరం శక్తి స్థాయిని పెంచడంలో అన్నం చాలా సహాయపడుతుంది. అంతే కాకుండా ఇందులోని పోషకాలు మీ కండరాల పెరుగుదలకు తోడ్పడతాయి. ఇది కాకుండా బియ్యం కూడా గ్లూటెన్ ఫ్రీ. అంతేకాకుండా బియ్యంలోని యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని సెల్ డ్యామేజ్ కాకుండా కాపాడతాయి.

బరువు తగ్గడానికి రాత్రిపూట ఏమి తినాలి?

బరువు తగ్గాలనుకునే వారు రోటీ లేదా బ్రౌన్ రైస్ తినాలి. రాత్రిపూట అన్నం తినడం వల్ల మీ పేగు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. అందుకే రాత్రిపూట రోటీ తినడం మంచిది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీరు అన్నం తినకూడదు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు అన్నం తక్కువగా తినాలి. దాని స్థానంలో అధిక ఫైబర్ ఉన్న తృణధాన్యాలు తీసుకోవాలి. ఏదైనా నిర్ణయాలు తీసుకునే ముందు మీ ఆహారం గురించి మీ వైద్యునితో మాట్లాడాలని నిర్ధారించుకోండి.

## క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారా?



ప్రస్తుతం సైబర్ నేరాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రతిరోజూ ఒకరిని డిజిటల్‌గా అరెస్టు చేసి, ఒకరి వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించడం, అతని ఖాతా నుండి డబ్బు విత్‌డ్రా చేయడం వంటి కేసులు ప్రతిరోజూ వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం చాలా ముఖ్యం. ఒక చిన్న పొరపాటు మీకు చాలా నష్టాన్ని కలిగిస్తుంది. మీరు కష్టపడి సంపాదించిన డబ్బు సైబర్ నేరస్థులకు చేరుతుంది. ఈ రోజు మనం క్రెడిట్ కార్డ్‌తో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసేటప్పుడు చాలా విషయాలు తెలుసుకోవాలి.ఎల్లప్పుడూ విశ్వసనీయ సైట్ల నుండి మాత్రమే షాపింగ్ చేయాలని గుర్తించుకోండి. ఈరోజుల్లో సైబర్ మోసగాళ్లు కూడా ఇలాంటి పేర్లతో ఉన్న సైట్ల ద్వారా ప్రజలను మభ్యపెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో మీరు నిజమైన వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తున్నారని ఎల్లప్పుడూ నిర్ధారించుకోండి.మీరు మొదటిసారిగా వెబ్‌సైట్ నుండి షాపింగ్ చేస్తుంటే, ఖచ్చితంగా దాని గురించి పరిశోధన చేయండి. ఇంటర్నెట్‌కి వెళ్లి దాని రివ్యూలను చదవండి. ఏదైనా వెబ్‌సైట్ చాలా ప్రతికూల సమీక్షలను పొందినట్లయితే, దాని నుండి షాపింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం ద్వారా మీరు సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా కాపాడుకుంటారు.

రెండు–కారకాల ప్రమాణీకరణలు

అనేక ఆన్‌లైన్ రిటైలర్లు రెండు–కారకాల ప్రమాణీకరణను అందిస్తారు. ఇది చాలా ముఖ్యమైనది. పాస్‌వర్డ్ కాకుండా, మీ ఖాతాను సురక్షితంగా ఉంచుకోవడానికి మీరు మరొక మార్గాన్ని పొందుతారు. అటువంటి పరిస్థితిలో మీ పాస్‌వర్డ్ ఎవరికైనా తెలిసినప్పటికీ, సందేశం లేదా మెయిల్‌లో వచ్చిన ధృవీకరణ కోడ్ లేకుండా వారు మీ ఖాతాను యాక్సెస్ చేయలేరు.

వర్చువల్ లేదా డిస్పోజబుల్ క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించండి

అనేక ఆర్థిక సంస్థలు వర్చువల్ లేదా పునర్వినియోగపరచలేని క్రెడిట్ కార్డులను అందిస్తాయి. ఇవి మీ క్రెడిట్ కార్డ్ ఖాతాకు లింక్ చేయబడిన తాత్కాలిక కార్డ్ నంబర్‌లు, అయితే లావాదేవీ తర్వాత గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఏ మోసగాడు మీ నిజమైన ఖాతాను యాక్సెస్ చేయలేరు.

మీ ఖాతాపై నిఘా ఉంచండి

మీ ఖాతాపై నిఘా ఉంచండి. అలాగే క్రమమైన వ్యవధిలో దాన్ని తనిఖీ చేస్తూ ఉండండి. దీంతో ఏదైనా అక్రమ లావాదేవీలు జరిగితే దానికి సంబంధించిన సమాచారం తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోగలుగుతారు. ఖాతాకు సంబంధించిన ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే బ్యాంక్‌కి తెలియజేయండి.

## ‘అమ్మ ఆస్పత్రిలో ఉన్నా దేశం కోసం ఆడారు’..





ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టెస్టు మ్యాచ్ తర్వాత ఆర్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు ప్రకటించాడు. దీంతో అతను ఇప్పుడు దేశవాళీ క్రికెట్ పోటీలు, లీగ్ పోటీల్లో మాత్రమే కనిపించనున్నాడు. కాగా అశ్విన్ రిటైర్మెంట్ నిర్ణయంపై పలువురు దిగ్గజ క్రికెటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అదే సమయంలో అతని భవిష్యత్ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో అశ్విన్ రిటైర్మెంట్ తర్వాతి జీవితం బాగుండాలంటూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రత్యేక లేఖ రాశారు. ‘ప్రతి ఒక్కరూ మీ నుంచి మరిన్ని ఆఫ్ బ్రేక్‌లు ఆశిస్తున్న తరుణంలో మీరు క్యారమ్ బాల్ బౌలింగ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. 14 ఏళ్ల పాటు టీమిండియా కు సేవలు అందించినందుకు ధన్యవాదాలు’ అంటూ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని నరేంద్ర మోదీ భావోద్వేగంతో కూడిన లేఖ రాశారు. ‘భారత క్రికెట్ జట్టుకు మీరు అందించిన సేవలు అద్భుతం. 2022 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌పై మీరు బాల్ ను వదిలి పెట్టడం, అది వైడ్ బాల్‌గా మారడం మీ తెలివితేటలను తెలియజేస్తుంది. ‘మీ అమ్మ ఆసుపత్రిలో చేరిన ఆ క్షణం మనందరికీ గుర్తుంది. అయినా మీరు మళ్లీ మైదానంలోకి దిగారు. ఇక చెన్నైలో వరదలు వచ్చినప్పుడు మీరు జట్టుతోనే ఉన్నారు. దక్షిణాఫ్రికాపై మీరు ఆడిన తీరు ఆట పట్ల మీ నిబద్ధతను తెలియజేస్తుంది. జెర్సీ నంబర్ 99 లేకపోవడం భారత క్రికెట్ జట్టుకు పెద్ద లోటు. మీరు క్రికెట్ మైదానంలో అడుగుపెట్టిన క్షణాన్ని క్రికెట్ ప్రేమికులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు’.మీ 765 వికెట్లు ఎంతో ప్రత్యేకమైనవి. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక ‘ప్లేయర్ ఆఫ్ ది సిరీస్’ అవార్డులను గెలుచుకోవడం, మీరు సంవత్సరాలుగా జట్టు విజయంపై చూపిన ప్రభావాన్ని చూపుతుంది. ఒకే మ్యాచ్‌లో సెంచరీ చేసి ఐదు వికెట్లు పడగొట్టి మీ ఆల్ రౌండ్ సత్తాను చాలాసార్లు చూపించారు. అలాగూ 2021లో సిడ్నీలో మ్యాచ్ సేవింగ్ ఇన్నింగ్స్‌తో మన దేశానికి ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందించారు’ అని ప్రధాని నరేంద్ర మోదీ కూడా తన లేఖలో పేర్కొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 23-12-24 (4).pmd 4 12/23/2024, 4:23 AM